

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,30 డిసెంబర్ 2025

8 పేజీలు


## ప్రతీ భక్తుడికి

# సంతృప్తికరమైన దర్శనం

- అవాంఛనీయ సంఘటలు జరగకుండా పటిష్ఠ భద్రతా చర్యలు
- రద్దీ, తోపులాటలు లేకుండా క్యూ లైన్ల నిర్వహణ ఉండాలి
- ముక్కోటి ఏకాదశి దర్శన ఏర్పాట్లను ఎస్పీ,ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడుకి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందరరే గా భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ,గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయఅతిధి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను ద ృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లలో భక్తులురద్దీకారణంగా

- తరువాయి 2లో..

## జనజాతీయ ఖేల్ మహోత్సవ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ





**బొకారో,జార్ఖండ్/భీమవరం,మేజర్‌న్యూస్:**జనవరి2026లో నిర్వహించనున్న ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ గిరిజన యువతకు సువర్ణావకాశం అని,ప్రతి గిరిజన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ క్రీడాకాలుగా ఎదగాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి

- తరువాయి 2లో..

## ఏపీ ఎన్ జివోల డైరీ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :**రాష్ట్రంలో చరిత్రకలిగిన ప్రభుత్వఉద్యోగులప్రతిష్టాత్మక ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ 2026వ సంవత్సరం దైనందిని (డైరీ)ని సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.అనంతరం నిశితంగాపరిశీలించారు. దైనందినీ (డైరీ)లో పొందుపరచిన విలువైన సమాచారం కూర్పు పట్ల ఏపీ ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్‌ని ప్రధానకార్యదర్శి డి.వి.రమణని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎన్జీవోల అధ్యక్షులు చోరగుడి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక 'ఎన్నికల్లో

# నూరుశాతం విజయ ఢంకా

- సీఎం చంద్రబాబుకు కానుకగా ఇస్తాం
- టిడిపి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్నిస్థానాల్లోనూటికి నూరు శాతం విజయ ఢంకా మ్రోగించి రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు కానుకగా అందిస్తామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ప్రజల ద ృష్టిని మళ్ళించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వైసిపి నేతల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని, ఇటువంటి చిల్లర చేష్టలతో వైసిపి ప్రజలకు మరింత దూరం అయ్యిందని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ సారామరణాలను మసిబూసి మారేడుకాయ చేయాలనుకున్న అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టుగా సిట్ నివేదిక ఉందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పార్టీప్రకటించినతర్వాతమంచి రోజు కావడంతో సోమవారం బడేటి చంటి ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత పార్టీ కార్యాలయంలో వేదపండితుల

- తరువాయి 2లో..

## అత్యంత వైభవంగా దేవ దేవుని గిరిప్రదక్షిణ







**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముందు రోజు సోమవారం మధ్యాహ్నాం నాలుగు గంటలకు గిరిప్రదక్షణఅంగరంగ వైభవము గా చిత్రవిచిత్రవేషాలతో నిర్వహించారు.తొలిత ఆలయంలో ఉభయదేవేర్లను ప్రత్యేక వాహనంపై ఉంచి పూజలు చేసి హారతులు ఇచ్చారు.అనంతరం ఆలయ తొలి మెట్టు వద్ద విశేష సుగంధ భరిత పుష్పమాలికులతో అలంకరించిన ప్రచార రథంపై స్వామి అమ్మవార్లను ఉంచిఅర్చకులుపూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఫౌండర్ ట్రస్ట్ నివ ృతరావు ఆలయ ఈఓ ఎన్.వి సత్యనారాయణమూర్తి టెంకాయలు కొట్టి జెండా ఊపి ప్రచారరథాన్ని ప్రారంభించారు. స్వామివారి ముందు భాగములో గజలక్ష్మి, అశ్వము,గోమాతలు, కోలాట నృత్యాలు,మేళ తాళాలు, చిత్ర విచిత్ర

- తరువాయి 2లో..

# ప్రతీ భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి తోపులాటలు లేకుండా జరగకుండా చూడాలని, గరిజేలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఏ భక్తుడుకైన అనారోగ్యం కారణంగా అత్యవసరపరిస్థితి ఏర్పడితే తక్షణమే తీసుకో వలసిన చర్యలపై విధులలో ఉన్న సిబ్బందికి అవగాహన కలిగించాలని, అంబులెన్స్, వైద్య సిబ్బంది ఉన్న ప్రదేశం గురించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి తెలిసేలా చూడాలన్నారు.క్యూలైన్లను సక్రమ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉచిత దర్శనం, 100, 200, 500 రూపాయల దర్శనాలకు ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటుచేసి, క్యూ లైన్లలో రద్దీ లేకుండా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, భక్తుల సంఖ్యకు తగిన విధంగా త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి బయటకు వచ్చే మార్గాలు, కంపార్టుమెంట్లు, క్యూ లైన్ల వెంబడి తోపులాటలు జరగకుండా సిసి కెమెరాలతో పర్యవేక్షించాలని, ఎక్కడైనా తోపులాట జరిగితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించి, సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసాదం తయారీ ప్రదేశంలో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా అన్ని ప్రదేశాలలో పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందన్న అనుమానం వచ్చిన వెంటనే భద్రతా సిబ్బంది తక్షణమే స్పందించి అందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సంఖ్యకు తగిన విధంగా ప్రసాదాలు తయారీ ఉండాలని , అంతేకాక ప్రసాదం, సెల్ ఫోన్, లగేజ్ కౌంటర్లు పెంచాలన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక భావనతో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 35 వేల మంది భక్తులు విచ్చేశారని,ప్రస్తుత ముక్కోటి ఏకాదశికి అంతకుమించి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పరిశీలించ వలసిందిగా కోరిన వెంటనే వచ్చి,ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిఎంహెచ్ఓ డా.పి .జె. అమృతం, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు చైర్మన్ ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్.వి.ఎన్.ఎన్ నివృతరావు ఈఓ ఎన్ .వి.ఎస్.ఎన్. మూర్తి, ఈఈ డి.వి.భాస్కర్,తహసీల్దార్ జె.వి.సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్, ప్రభృతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యూ లైన్లు, కంపార్ట్మెంట్ లు, ఆలయం నుండి బయటకు వచ్చే మార్గాలు, పార్కింగ్, ఆలయంలో ఉత్తరద్వార దర్శనం వద్ద ఏర్పాట్లు లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిగి కలెక్టర్ పరిశీలించారు.

# అత్యంత వైభవంగా దేవ దేవుని గిరిప్రదక్షిణ

మొదటిపేజీ తరువాయి

వేషాలతో గోవింద స్వాములు గోవింద నామాలతో గిరిప్రదక్షిణ అత్యంత వైభవముగా నిర్వహించారు. మార్గము మధ్యలో ఉచిత మంచినీరు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు,దేవస్థానం వారు స్టాల్స్ను ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం సిబ్బంది, సి ఐ యాజె విల్సన్,సుధాకర్,సిబ్బంది, పర్యవేక్షించారు. 5వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అనంతరం స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారు.

# విద్యా రంగంలో శివరామకృష్ణ సేవలు అమోఘం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో ఎంతఓగా పనిచేసి రిటైర్ అవుతున్న నివై శివరామకృష్ణయ్య సేవలు ఎంతో అమోఘం అమోఘం అని తెలుగుదేశం జిల్లా ఉపా ధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పేర్కొన్నారు. సామర్లకోట మండల విద్యాశాఖాధికారిగా ఇప్పటివరకు విధులు నిర్వహించి ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న వై.శివరామకృష్ణయ్య దంపతులకు స్థానిక గాంధీ సెంటర్ వద్ద గల రైతు భవన్లో ఘనంగా వీడ్కోలు సత్కారం జరిగింది. స్థానిక రైతు సంఘ భవనంలో ఎంఈవో–2 పి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్నత సేవలు అందించి విద్యాశాఖ అధికారిగా శివరామకృష్ణయ్య ఎంతో పేరుగాంచారన్నారు. అనంతరం పదవి విరమణ చేస్తున్న శివరామకృష్ణయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎలిశెట్టి అమృతానరేష్, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, తెలుగురైతు కాకినాడ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, గుమ్మళ్ళ రామకృష్ణ, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి తోటకూర శ్రీనివాసరావు బీజేపీ నాయకులు విత్తనాల వెంకటరమణ, అధిక సంఖ్యలో టీచర్లు హెడ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక'ఎన్నికల్లో నూరుశాతం విజయ ఢంకా

మొదటిపేజీ తరువాయి

మంత్రోఛ్ఛారణ మధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ,ముస్లిం,క్రైస్తవ మత పెద్దల సర్వమత ప్రార్థనలు నిర్వహించిబడేటి చంటిని ఆశీర్వదించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలోనూ, పార్టీ శ్రేణుల సమావేశంలోనూ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురుతర బాధ్యతకు శక్తివంచన లేకుం డా పూర్తిస్థాయిన్యాయంచేసేందుకుక కృషిచేస్తానన్నారు. జిల్లాలోని అందరు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో,కూటమిలో నిజనసేన,బిజెపి నాయకు లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతూ పార్టీని ప్రగతిపథంలో నడపడంతో పాటూ జిల్లాలో పార్టీని ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. మరీముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో అన్నిచోట్లా అభ్యర్థులను ఎంపిక చేసి నూరుశాతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు.ఇటీవల వైసిపి నాయకులు, కార్యకర్తలు రఫా రఫా అంటూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి ఆటకట్టించేందుకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. జిల్లాలో వైసిపి ప్రభుత్వ హయాంలో కల్తీసారా కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఈ విషయమై అప్పట్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించినట్లు బడేటి చంటి చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చేందుకు అవి సహజ మరణాలంటూ ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. అయితే ప్రస్తుతం సిట్ నివేదిక ఆధారంగా అవి కల్తీ సారా మరణాలేనని స్పష్టమైందని, ఈ నివేదిక జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని బడేటి చంటి అన్నారు. ఇకపై జిల్లా పార్టీ కార్యాలయంలో అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు వారానికి నాలుగు కానీ,ఐదు రోజులు కానీ తాను కార్యాలయానికి వస్తానని దీనిపై అందరితో మాట్లాడి సమయాలను నిర్దేశించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కైకలూరు నియోజకవర్గ పార్టీ నాయకులు వీరమల్లు నరసింహారావు, కొడాలి వినోద్, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గూడవల్లి వాసు, జిల్లా అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, జిల్లా పార్టీ మీడియా కో–ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాద రావు,జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జంపా సూర్యనారాయణ, అహ్మద్ ఖాజాషేక్, కార్యదర్శి చింతాటి జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన వైసిపి నాయకులు వడ్డీ రఘురాం





తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ క్రమంలో కొమ్ముగూ డెంలో సూర్పని సాయిబాబా అకాల మరణానికి వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు. 19వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ రౌతు చిన్నమ్మాయి అకాల మృతికి సోమరాజు కుటుంబాన్ని పరామర్శించారు. పట్టింపాలెం గ్రామా నికి చెందిన కాశగాని తాతబ్బాయి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ పెద్దిరాజు శ్రీనులను పరామర్శించారు. రఘురాంతో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ ఆరాధన

మొదటిపేజీ తరువాయి

యలమంచిలి, మేజర్ న్యూస్ : యేసు కృపా సువార్త సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండలంలోని చించినాడ అరుంధతి పేటలో క్రిస్మస్ ఆరాధన ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల నుంచి క్రైస్తవ భక్తులు ప్రత్యేక గీతాలను ఆలాపించారు. ఈ కార్యక్రమంలో యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు విప్పర్తి రామారావు వీ.జి.రాజు,వివికే. దాస్,కలిగితీపోల్ రాజు స్థానిక సంఘ కకాపరి చొప్పల వీర కుమార్ పెద్దలు ఎం. అహరోను. తెన్నేటి స్టాలిన్ తెన్నేటి శివాజి పాల్గొన్నారు.

## జనజాతీయ ఖేల్ మహోత్సవ్'ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

మొదటిపేజీ తరువాయి

భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.బొకారో స్టీల్ ప్లాంట్ వనవాసి కళ్యాణ్ కేంద్రం సంయుక్తంగా బొకారో కుమార్ మంగళం స్టేడియంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న జనజాతీయ ఖేల్ మహోత్సవ్ (గిరిజన క్రీడల పండుగ) క్రీడా సంబరాన్ని సోమవారం భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. మొదట ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం పోటీలను ఘనంగా ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుండి 650 మంది యువ గిరిజన క్రీడాకారులు పాల్గొని ఆర్చరీ (విలువిద్య),కబడ్డీ, ఖో–ఖో, ఫుట్బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో జరుగుతున్న ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశంలో క్రీడలకు దక్కుతున్న గుర్తింపు వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన విజన్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫిట్ ఇండియా','ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాలు గ్రామీణ,మారుమూల ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయటానికి దోహదపడుతున్నాయి అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధన్బాద్ ఎంపీ దులూ మహ తోపాటు ముఖ్య వక్త, క్షేత్రీయ సంఘటనా మంత్రి ప్రఫుల్ల అకాంత్, జార్ఖండ్ వనవాసి కళ్యాణ్ కేంద్రం అధ్యక్షులు సుదాన్ ముండా, వనవాసి కళ్యాణ్ కేంద్ర పదాధికారులు ధనంజయ్ సింగ్, ప్రబోధానంద్ , ఆర్ఎస్ఎస్ ధన్బాద్ విభాగ కార్యవాహ ధీరేంద్ర గోప్, ప్రియా రంజన్,సెయిల్ – బొకారో స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ తటిప్ దీపక్ గుప్తా, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుడికి వసుధ ఫౌండేషన్ చే రూ.20వేలు సాయం



**పోడూరు,మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక కష్టాలతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న పేదలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ఎంతో ఊరటనిస్తుందని పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరు సూరిబాబు అన్నారు. పోడూరు మండలం పోడూరు గ్రామానికి చెందిన గుబ్బల మోహనరావు (భవన నిర్మాణకార్మికుడు )దాదాపు నాలుగు నెలల కిందట మోహనరావు భవన నిర్మాణ పనుల్లో ఉండగా ఒకటో అంతస్థ నుంచి ప్రమాదవశాత్తు కిందకు పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతను వెన్నుముకకు తీవ్ర గాయమై అనారోగ్యంతో అప్పటినుంచి మంచానికే పరిమితం అయ్యాడు. అతను వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.అతని దీనస్థితిని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు వివరించారు.దీంతో ఆయన మానవత హృదయంతో వెంటనే స్పందించి మోహనరావు వైద్య ఖర్చులకోసం వసుధ ఫౌండేషన్ ద్వారా రూ. 20 వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును సోమవారం పోడూరులో పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు చేతుల మీదుగా బాధితుడు మోహనరావు తల్లి గుబ్బల పద్మావతికి అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు, శివాజీ రాజు మాట్లాడుతూ పేద రోగులకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందిస్తున్న ఆర్థిక సహాయం స్పూర్తిదాయకమన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యం పాలైన మోహనరావుకు వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందించడం పట్ల సూరిబాబు, శివాజీరాజు , రుద్రరాజు ఆంజనేయరాజు, బాధితుడు మోహనరావు, కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సకాలంలో సమస్యలు పరిష్కరించాలి : ఆర్డీవో దాసి రాజు




**నరసాపురం, మేజర్ న్యూస్ :** వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అందజేసిన దరఖాస్తులకు సంబంధించి వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి పరిష్కరించాలని ఆర్డీఓ దాసిరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 36 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అధికారులపై నమ్మకంతో అనేక సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుండి వస్తున్నారని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్‌లో ఐదు దరఖాస్తుల పరిష్కారం : తహాసిల్దార్ ఉదయ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమస్యలున్న బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరించినట్లు తాసిల్దార్ ఉదయ భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశములు ప్రకారం సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం 8 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 5 దరఖాస్తుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటలక్ష్మి,ఎంఈఓ. కె.శ్రీనివాస్,పంచాయతీరాజ్ శాఖ ఏఈ రామనుజం,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్ వెలస్లీ,ఏపీవో శ్రీనివాస్,అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ హౌసింగ్ సూపర్వైజర్ జి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తడికలపూడిలో 4వ విడత రీ సర్వే



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ ఎలీషా అధ్యక్షతన గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో మీ సేవ దరఖాస్తులు, 22 ఏ కేసులు,మ్యూటేషన్లు, పీజీఆర్ఎస్ పిటిషన్లతో పాటు రీ సర్వే గ్రామాలతో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నంతో ముద్రించిన పాస్ పుస్తకాల పంపిణీపై చర్చించారు. అలాగే జనవరి 2 నుంచి 9వ తేదీ మధ్య గ్రామ సభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. 4వ విడత రీసర్వే తడికలపూడిలో మొదలవుతోన్న నేపథ్యంలో తడికలపూడి పంచాయతీలో 30న గ్రామసభ నిర్వహించాలని నిర్ణయించారు. సమీక్షలో మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పాపుల రక్షించుటకు ఏసుక్రీస్తు మరణం



### – మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ

**నరసాపురం, మేజర్ న్యూస్ :** పాపులను రక్షించుట కొరకు ఏసుక్రీస్తు సిలువలో మరణించారని, శాంతి, దయ, ఎదుటివారికి సహాయపడటం, మానవులంతా భక్తి మార్గంలో నడవాలని ఏసుక్రీస్తు ఈ ప్రపంచానికి చాటి చెప్పారని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవునిపై నమ్మకం, భక్తి ఉంచి అందరూ మంచి మార్గంలో నడవాలని ఆమె అన్నారు. ఈ సందరరేగా ఆమె క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని, అన్ని మతాలు, వర్గాలు ఐక్యంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగ నిర్వహిస్తారని, ప్రేమ ఆప్యాయతకు నిదర్శనం క్రిస్మస్ అన్నారు. మున్సిపల్, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. వ్యక్తుల మధ్య మంచి సంబంధాలను పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిదల శ్యామల, శరత్, పాలూరు బాబ్జి,జిల్లెల్ల దిలీప్ కుమార్,కేసరి గంగరాజు,గోరు సత్తిబాబు, శివాజీ, మున్సిపల్ కమిషనర్ పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, చర్చి పెద్దలు, క్రైస్తవ సంఘ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మానవత చే కెరియర్ గైడెన్స్





**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని కళ్ళచెరువు గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నందు హెచ్ఎం సుధాకరరావు అధ్యక్షతన 9వ తరగతి,పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ , నైతిక విలువలు పట్ల అవగాహన మానవత సంస్థ కెరియర్ గైడెన్స్ రిసోర్స్ పర్సన్ సుకన్య విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ,మానవత డైరెక్టర్ నౌడు సత్తిబాబు, మానవతా అధ్యక్షులు పావులూరు గాంధీ,చైర్మన్ గంగాధర్ ప్రసాద్,మానవత సంస్థ కమిటీ సభ్యులు చిలికాని భాస్కరరావు, మేడికొండ సత్తిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రైవేట్ క్లాసులు జరుగుతున్న నేపథ్యంలో 20 రోజులకు సరిపడగా హెల్తీ స్నాక్స్ హెడ్మాస్టర్ ద్వారా పిల్లలకు అందించారు.

## మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ గా వెంకటరామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఎం.అంజయ్య బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు స్వాగతం పలికారు.

## ఘనంగా వైసీపీ ఇంచార్జి గోపి పుట్టినరోజు వేడుకలు



**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలం రావిపాడులో పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు,వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు,రాష్ట్ర వైసిపి బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి : ఏవో శివశంకర్



**చాట్రాయి, మేజర్ న్యూస్,** మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెర పురుగు నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ సూచించారు. సోమవారం మండలంలో పలు మొక్కజొన్న చేలను పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్ లో మండలంలో ఏడువేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నాలుగు మచ్చలు కలిగిన కత్తెర పురుగు, గొంగళి పురుగు పంటను ఆశిస్తుందని, ఇది ఆకులను పూర్తిగా కత్తిరించినట్లు తిని కాండంను తొలచి రంధ్రాలను చేస్తుందన్నారు దీని నివారణకు గుడ్డును గమనించిన వెంటనే ఎకరానికి ఒక లీటర్ వేప నూనె పిచికారి చేయాలన్నారు. పురుగుల ఉధ ృతి ఎక్కువగా ఉంటే రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన రసాయనాలు పిచికారి చేయాలని పలువురు రైతులకు వివరించారు.

# భూదాన యజ్ఞం బోర్డు భూములు బాధితులకు ఇప్పించండి



**- సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో నాలుగు దశాబ్దాల క్రితం పేదలకు పంపిణీ చేసిన భూదాన యజ్ఞం బోర్డు భూములు గ్రామంలో పెత్తందారులు ఆక్రమించుకున్నారని, వారి నుండి తిరిగి బాధితులకు ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. సోమవారం తాడువాయిలో భూ సమస్యలపై జరిగిన గ్రామ సభలో సిపిఐ ఆధ్వర్యంలో, భూదాన భూముల బాధితులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ రమేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రమేష్ ని కలిసి భాదితులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం భూదాన యజ్ఞం బోర్డు పేదలు,నిరుపేదలకు,తాడువాయి పంచాయతీలో 103 మంది పేదలకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున 103 ఎకరాలు పంపిణీ చేశారు. కౌలు పేరుతో మమ్మల్ని మోసం చేశారని పేదలు వేడుకుంటున్నా, కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ఫలితం కనిపించడం లేదన్నారు. దీంతో సిపిఐ నాయకుల చొరవతో తాడువాయిలో సోమవారం భూ సమస్యలపై జరిగిన గ్రామసభలో డిప్యూటీ తాసిల్దారుని కలిసి సమస్య వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, జీలుగుమిల్లి మండల కార్యదర్శి కారం ధారయ్య,వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిస రాము ,జ్యోతి, ఝాన్సీ, రమాదేవి, పునుగు మాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రతిభ చూపిన స్విమ్మర్ బుడిగిన కార్తీక్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** దుబాయ్‌లో ఇటీవల జరిగిన యూత్ స్విమ్మింగ్ పోటీలలో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన స్విమ్మర్ బుడిగిన కార్తీక్ రవి వీర వెంకట భవాని కార్తీక్ 6 పతాకాలు సాధించిన దేశ కీర్తి ప్రతిష్టతను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేశారని రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. కార్తీక్ ను జంగారెడ్డిగూడెంలో ఆదివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మెన్ మాట్లాడుతూ కార్తీక్ అనితర సాధ్యమైనా విజయాలు సాధించారని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్దకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సా హం ఇస్తుందని స్విమ్మర్ కార్తీక్ ను అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండేటి కిషోర్,నాయకులు పెనుమర్తి రామ్ కుమార్,చిట్టి బోయిన రామ లింగేశ్వరరావు,పాతూరి అంబేద్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై వినతులు స్వీకరణ

**- ఎన్జీవో అధ్యక్షులు గుడాల హరిబాబు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** మధ్యాహ్నం రెండు గంటలకు పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు పాలకొల్లుఎన్ జిజిఓ అసోసియేషన్ పాలకొల్లు యూనిట్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చొడగిరి శ్రీనివాసరావు.కార్యదర్శి నెరుసు రామారావు. రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్ ఎస్ హరనాథ్ విచ్చేయుచున్నారు.వివిధ క్యాడర్ల ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు సమర్పించుకోవచ్చని. వాటిని జిల్లా స్థాయి. రాష్ట్రస్థాయి నాయకత్వం ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘ నాయకులు. అన్ని ఉద్యోగ సంఘ నాయకులు. ఉద్యోగులు పాల్గొనవల సిందిగా హరిబాబు తెలిపారు.

# నేరస్తుడికి శిక్ష పడేలా చేసిన నూజివీడు డీఎస్పీ ప్రసాద్‌కి ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రశంసలు




**ఒంగోలు / నూజివీడు,మేజర్‌న్యూస్ :** నిబద్ధతతో కూడిన దర్యాప్తు, పక్కా సాక్ష్యాధారాల సేకరణతో ఒక క్లిష్టమైన ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష యావజ్జీవ శిక్ష పడేలా చేసిన నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్‌కి విశేష గుర్తింపు లభించింది. ప్రసాద్ గతంలో ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించిన సమయంలో,కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక కీలకమైన పోక్సోకేసును స్వయంగా పర్యవేక్షించారు. బాధితురాలికి న్యాయం చేకూర్చాలనే ఉద్దేశంతో ఆయన శాస్త్రీయ ఆధారాలను సేకరించి, దర్యాప్తును అత్యంత సమర్ధవంతంగా పూర్తి చేశారు. వారి దర్యాప్తు ఫలితంగా కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 20 ఏళ్ల కఠిన శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. వార్షిక క్రైమ్ మీటింగ్‌లో ప్రత్యేక అభినందన ప్రకాశం జిల్లా పోలీస్ వార్షిక నేర సమీక్షా సమావేశం సందర్భంగా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, (ప్రస్తుత ఎస్పీ) ,అప్పటి ఇన్వెస్టిగేషన్ ను గుర్తించిన అధికారులు ప్రసాద్‌ని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రసాద్‌ని శాలువాతో సత్కరించి, వారి పనితీరును అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

అధికారుల స్పందనక్లిష్టమైన కేసులను ఛేదించడంలో ,నిందితులకు శిక్ష పడేలా చేయడంలో ప్రసాద్ చూపిన చొరవ ఇతర అధికారులకు స్ఫూర్తిదాయకమని ఎస్పీ కొనియాడారు.

## నారాయణుడుగా శ్రీ స్వామివారి అలంకరణ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** చిన్నగోపురం శ్రీఅష్టభుజలక్ష్మీ నారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రత మహోత్సవములలో భాగంగా 14వ రోజున ఆలయ అర్చకులు కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని నంబి నారాయణుడుగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు కుమార్ ధనుర్మాస కమిటీ సభ్యులు మామిడి బాబు,నున్న కోటి, మాజేటి రాంబాబు,మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం : సొసైటీ చైర్మన్ మోరంపూడి



**చాట్రాయి, మేజర్ న్యూస్:** ఆరోగ్యకరమైన ,సురక్షితమైన ఆహారాన్ని అందరికీ అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని చనుబండ సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆదేశం మేరకు చనుబండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై సోమవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం కోసం చేపట్టాల్సిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్‌లు చంటి బాబు, అర్జునరావు,బొంతు సతీష్,గవర వెంకటేశ్వర రావు, తాతయ్యబాబు, చిన్నం లక్ష్మీనారాయణ, చీదిరాల మోహన రావు,గత్తం వెంకటేశ్వర రావు,మాధవి,ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు భూమి కేటాయించాలి



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండల ంలోని చనుబండ పంచాయతీ పరిధిలోని సూరంపాలెం దళితవాడలో శ్మశాన వాటికకు భూమిని కేటాయించ వలసిం దిగా కోరుతూ రెవెన్యూ క్లినిక్‌లో డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరరావుకి చనుబండ సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆఖరి మజిలీకి అనేక ఇబ్బందులు పడుతున్న దళితవాడలో స్మశాన వాటికకు స్థలం కొనుగోలు చేసి అయినా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి నక్కా రాము,గవర వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**- కేంద్ర మంత్రి సీతారామన్‌కు డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం వినతి**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ పునరావాస గ్రామాల కోసం ప్రారంభంలో భూములు ఇచ్చిన రైతులు నేడు కూలీలుగా మారారని వారిని ఆదుకోవాలని డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు నరసాపురం మండలం పెదమైన వానిలంకకు ఆదివారం పర్యటనకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. 2006 ప్రాంతంలో రైతులు ఎకరం 90వేల నుంచి రూ. 1.20 లక్షల వరకు ఆర్ అండ్ ఆర్ కోసం ఇచ్చారని తెలిపారు. పరిహారం అతి తక్కువగా ఉండటంతో అప్పట్లో పోలాలు ఇచ్చిన పలువురు రైతులు పండించుకునే భూములు లేక ఏజెన్సీలో కూలీలుగా మారారన్నారు. ప్రస్తుతం ఎకరానికి రూ. 12లక్షల వరకు పరిహారం వస్తుందన్నారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు అదనపు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కరాటం రాంబాబు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు.

# ఫిర్యాదులు పరిష్కారానికి అత్యంత బాధ్యత తీసుకోవాలి



– అధికారులు అర్జీలు నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలి

– జిల్లా జాయింట్ కలెక్టరు డా. ఎం.జె.అభిషేక్ గౌడ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టరు డా.ఎం.జె.అభిషేక్ గౌడ నిర్వహించారు.జాయింట్ కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు,నగరపాలక సంస్థ కమిషనర్ ఏ భాను ప్రతాప్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు అభిషేక్ గౌడ మాట్లాడుతూ పిజిఆర్ యస్ దరఖాస్తుల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి వారం వారం ప్రత్యేక రివ్యూ చేస్తున్నారని తెలిపారు.ఈ రోజు పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు 313 అని తెలిపారు.

– పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు – కొయ్యలగూడెం మండలం సుభద్రపాలెం నకు చెందిన పాతకోకిల వెంకటేశు తనకు కొయ్యలగూడెం మండలం కనకాద్రిపురంలో 57 సెంట్లు పొలం ఉందని, పక్క పొలం వారు తన పొలంలో గేదెల మేపుతూ తన మీద తన భార్య, కుమారుల మీద దౌర్జన్యం చేస్తూ తిడుతూ, కొడుతున్నారని ఫిర్యాదు చేశారు. టీ నర్సాపురం మండలం ఈపికుంట గ్రామానికి చెందిన యారిచర్ల వీరయ్య తన దరఖాస్తులో తనకు రెండు ఎకరాల పొలం ఉందని ఆ వివరాలను ఆర్ ఎస్ ఆర్ లో నమోదు చేసి మ్యూటేషన్ మరియు ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. ముసునూరు మండలం గొల్లపూడి కి చెందిన భూపతి మూర్తిరాజు తనకు మత్స్యకార పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన ఘంటసాల సుబ్బరాజు తమ గ్రామంలో పశువులకు మరియు ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో చెరువులు తవ్వాల్సిందిగా కోరారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని జెసి అభిషేక్ గౌడ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి. నాంచారయ్య, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో ఎటువంటి అసౌకర్యం కలగకూడదు : ఎఎస్పి సుస్మిత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పారిజాతగిరి దేవాలయంలో పటిష్ట బందోబస్తును ఏఎస్పీ సుస్మిత క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కుని పారిజాత గిరి వేంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు 20వేల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఏఎస్పీ ససుస్మిత బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. ఇన్‌స్పెక్టర్ ఎం.వి.సుభాష్,ఎస్ఐ వీర ప్రసాద్ తో కలిసి ఆమె దేవాలయ ప్రాంగణాన్ని,క్యూలైన్లను,ఉత్తర ద్వార దర్శన మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్ల ను క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా ఉత్తర ద్వార దర్శనం సమయంలో తోపులాటలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని,అత్యవసర చికిత్స కోసం సిబ్బంది అందుబాటు లో ఉండాలని సూచించారు.

భద్రత పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని,అలాగే రద్దీని అంచనా వేయడానికి డ్రోన్ కెమెరా లను వినియోగించాలని స్పష్టం చేశారు.

## ఉండేల్ కట్ట ఆక్రమణలు తొలగించండి



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక కొత్తూరు గ్రామ పరిధిలో ఉండేల్ కట్ట చెరువు ఆక్రమణలకు గురైందని. దీనిని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కామవరపుకోట మండల సిపిఐ కార్యదర్శి టీవీఎస్ రాజు, కొత్తూరు గ్రామ శాఖ కార్యదర్శి కొప్పిశెట్టి నాగాంజనేయులు ఎంపీడీవో బి.శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వీరు తమ ఫిర్యాదు పత్రం అందజేశారు.

నాలుగు ఎకరాల విస్తీర్ణం ఉన్న చెరువును కొందరు ఆక్రమించుకున్నారని, ఇక్కడ అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయని కూడా ఆరోపించారు. ఈ అక్రమణలు తొలగించి దీనిని పార్క్‌గా అభివృద్ధి చేయాలని వారు కోరారు.

# స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ, రోలర్ హాకీ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో జరిగిన 63వ నేషనల్ స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ, రోలర్ హాకీ విభాగాల్లో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి క్రీడలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు. విశాఖపట్నంలో డిసెంబరు ఐదు నుండి 15 వరకు జరిగిన 63వ నేషనల్ స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ, రోలర్ హాకీ విభాగాల్లో మన పశ్చిమగోదావరి జిల్లా క్రీడాకారులు ఒక బంగారు పతకం, ఆరు వెండి పథకాలు, ఒక రజిత పతకం మొత్తం ఎనిమిది పతకాలు సాధించారు. 12 సంవత్సరాల లోపు విభాగంలో ఇన్ లైన్ హాకీ నందు మైత్రి దాస్ బంగారు పతకం, 15 సంవత్సరాల లోపు విభాగంలో ఘంటా జస్వంత్ వెండి పతకం, అలాగే రోలర్ హాకీలో 12 సంవత్సరాల లోపు విభాగంలో కమలా నిత్యేష్ గౌడ్, 15 సంవత్సరాల లోపు విభాగంలో మునుపర్తి నాగ సాయి కేశవ్ వెండి పతకాలను సాధించారు. అలాగే 18 సంవత్సరాల లోపు విభాగంలో మకరపు ఓంకార్ వెండి పతకం, సానబోయిన స్నేహ శ్రీ వెండి పతకం, రజిత పతకం సాధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఎస్డిఓ ఎన్.మోహన్ దాస్, డిఇఓ ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి శ్యామ్ సుందర్, తణుకు స్కూల్ ప్రిన్సిపల్, పశ్చిమగోదావరి జిల్లా రోలర్ స్కేటింగ్ సెక్రటరీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరంపాలెంలో ఉచిత వైద్య శిబిరం



**కామవరపుకోట ,మేజర్ న్యూస్:** మండలంలో వీరంపాలెం గ్రామంలో మానవతా స్వఛరేద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయ,గుడ్ సమరిటన్( క్యాన్సర్) హాస్పిటల్ ఏలూరు వారిచే ఉచిత వైద్య శిబిరంను మానవత ప్రెసిడెంట్ పావులూరి గాంధీ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ వ్యాధులకు సంబంధించి 78 మంది పేషెంట్లకు,67 మందికి పంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ళజోడు సిఫార్సు చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానవతా కన్వీనర్ మేడికొండ సత్తిబాబు, మానవతా చైర్మన్ గంగాధర్ ప్రసాద్, సెక్రటరీ వాడవల్లి శివ, ట్రెజరర్ ముళ్ళపూడి బాబి, మోటేపల్లి శ్రీను, కమ్మ శ్రీను,కమ్మ రాంబాబు, వెంకటేశ్వరావు, లక్ష్మీనారాయణ ,గ్రామ పెద్దలు మానవత సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్బంగా దేవాలయాలను పరిశీలించిన సీఐ రామకృష్ణ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆగిరిపల్లి మండలంలోని పుణ్య క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సోమవారం నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ ,ఆగిరి పల్లి ఎస్ఐ శుభ శేఖర్ మండలం లోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తోపులాటలు జరగకుండా పటిష్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేయాలని దేవాలయ కమిటీలకు సూచించారు.వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని సౌకర్యాలు, తాగునీటి వసతులు కల్పించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా ఆలయ ప్రాంగణాల్లో నిరంతర నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పోలీస్ శాఖ ,దేవాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని సీఐ స్పష్టం చేశారు.వేడుకల సమయంలో ప్రజలు, భక్తులు పోలీసులకు, దేవాలయ సిబ్బందికి సహకరించి, క్రమశిక్షణతో దర్శనం చేసుకోవాలని అధికారులు కోరారు.

## కంభంపాటిని పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన రావు మాతృమూర్తి కంభంపాటి వెంకట నరసమ్మ ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా సోమవారం పెద్ద కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) హాజరయ్యారు.

వెంకట నరసమ్మ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాద్ (కంప్యూటర్ ప్రసాద్), బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

– భీమవరం ట్రాఫిక్ సీఐ వి.శ్రీనివాసరావు



**భీమవరం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలతో భీమవరం డి.ఎస్.పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని భీమవరం పట్టణంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు భీమవరం టౌన్ సిఐ వి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో చేపట్టే స్పెషల్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే కేసులు నమోదు చేయడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుంది అన్నారు.ర్యాష్ డ్రైవ్, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల వినియోగం, మైనర్ డ్రైవింగ్ పై కేసులు నమోదు తప్పదన్నారు. అలాగే పాత ట్రాఫిక్ చలానాలు పెండింగ్ ఉన్నట్లయితే వెంటనే చెల్లించాలని లేనిచో వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని అన్నారు.10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# మానవత ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కొబ్బరితోట ఈవీఎం హైస్కూల్ నందు 9,10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమమునకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాడేపల్లి మోహన్ రావుచే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 65 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య గురించి విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇవ్వడమైనది.

మెరిట్ విద్యార్థులకు ప్రశంస పత్రం, షీల్డ్ ,ఫైల్ అందజేశారు. మిగిలిన విద్యార్థులకు పెన్‌లు, బిస్కెట్, చాకోలేట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు జినపనేని రాజేంద్ర కుమార్, సెక్రటరీ మిరియాల కిషోర్, ట్రెజరర్ ఎర్ర ఆంజనేయులు, యెగ్గిన శరత్ బాబు,చేకూరి బంగార్రాజు, బురిడి సతీష్,పాండురంగ రావు, జక్కిలింకి రామ కృష్ణ, కంచర్ల నరసింహం, నాగరాజు, గాజుల మురళి కృష్ణ,నార్ని త్రిమూర్తులు, సాయి మోహన్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు సూర్యనారాయణ సహోద్యోగి రాజు తదితర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మాజిగూడెంలో 132/33 కెవి సబ్ స్టేషన్ ప్రారంభం



లింగపాలెం,మేజర్ న్యూస్ : ధర్మాజిగూడెంలో 132/33 కెవి సబ్ స్టేషన్ ను సోమవారం నూతనంగా ప్రారంభించిన ఏపీ ఈపిడిసిఎల్ అధికారులు, ట్రాన్స్కో అధికారులు.ఈ సబ్ స్టేషన్ నుండి ధర్మాజిగూడెం మండలం, లింగపాలెం సెక్షన్ పరిధిలోని 8 సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా అందించనున్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల గత 30 సంవత్స రాలుగా ఉన్న విద్యుత్ హెచ్చు తగ్గులు సరిచేసి విద్యుత్ అందించడానికి వీలు కలుగుతుంది.

ఈ నూతన సబ్ స్టేషన్ ద్వారా ధర్మాజీగూడెం, లింగపాలెం,నరసన్నపాలెం, రంగా పురం,ఆసన్నగూడెం, రాయుడుపాలెం,అయ్యపురాజుడెం, బాపిరాజు గూడెం సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా చేయనుండటం వల్లలో–ఓల్టేజ్ సమస్య తగ్గి, విద్యుత్ అంతరాయాలు తొలగు తాయి. ప్రస్తుతానికి 50 ఎంఈ పిటిఆర్ అందించారు. త్వరలో మరో 50ఎంఈ పిటిఆర్ అందించనున్నారు. ట్రాన్స్కో ఎస్ఈ,సిఈ, కన్స్ట్రక్షన్ ఎస్ఈ, డిఈ, టిఎల్సి ఎస్ఈ,ఏడి,ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు,టెక్నికల్ ఈఈ శశిధర్,ఆపరేషన్ డిఈ కె.ఎం అంబేద్కర్,పెదవేగి ఏడిఈ కె.గోపాల కృష్ణ, ధర్మాజిగూడెం, రంగాపురం ఏఈలు తదితరులు పాల్గొని నూతన సబ్ స్టేషన్ ప్రారంభించారు.

# దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దివ్యాంగులకు తహసిల్దార్ బి. రమాదేవి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. స్థానిక మూడు గుళ్ల ప్రాంగణంలో అఖిలాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థలు శ్రీ మాధురి జూనియర్ కళాశాల, పాలేటి విద్యాసంస్థ, గీతాంజలి విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులకు నూతన సంవత్సరం పురస్కరించుకొని దుప్పట్లు, పండ్లు ,పౌష్టికాహారం, భోజన ఏర్పాట్లను చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొన్నారు. ముందస్తు నూతన సంవత్సరం పురస్కరించుకొని దివ్యాంగుల తరపున కేక్ కట్ చేశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సేవ చేయటం ఒక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. వారికి అన్ని విధాల అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తెస్తే ప్రభుత్వపరంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో దివ్యాంగులు తమ సంఘం తరపున సమస్యలను చర్చించుకోవడానికి, ఇతర కార్యక్రమాల నిర్వహణకు స్థలంతో పాటు భవన నిర్మాణానికి సహకరించాలని తహసిల్దార్ కువిజ్ఞప్తి చేశారు.దీనికి తన వంతు సహకారాన్ని అందజేస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు. అనంతరం దివ్యాంగులు తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసిన తహసిల్దార్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. తమకు దుప్పట్లు ఇతరాలు అందజేసిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలను అభినందనలతో పాటు శ్రీ మాధురి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె.ప్రేమ్ కుమార్‌ను తగు రీతిలో సత్కరించారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ : తహసిల్దార్



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** రెవెన్యూ సమస్యల వేగవంతమైన పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సహకరిస్తుందని, భీమడోలు తహసిల్దార్ బి. రమాదేవి తెలిపారు. భీమడోలు తహసిల్దార్ కార్యాలయం వేదికగా సోమవారం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో తన ఇతర సిబ్బందితో పాల్గొన్న తహసిల్దార్ భూముల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే పి.జి. ఆర్ఎస్ కార్యక్రమానికి సమాంతరంగా ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. దీని నిర్వహణకు తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు.12 ప్రధాన రెవెన్యూ సమస్యలతో పాటు సర్వే ,ఇతర సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ చేస్తామన్నారు. అర్జీదారులు దరఖాస్తులు సమర్పించగానే తహసిల్దార్ వాటిని పరిశీలించి,తక్షణమే పరిష్కారం అయ్యేసమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. ఈ విధంగా ఆస్కారం లేని సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి నిర్ణీత కాలం వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.

# నేడు జ్ఞానం కార్యక్రమం : కరెన్సీ నోట్లు ,నాణాల ప్రదర్శన

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల వేదికగా మంగళవారం జ్ఞానం కార్యక్రమం పేర కరెన్సీ నోట్ల,నాణాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు, కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ తెలిపారు. దీనివల్ల విద్యార్థుల్లో జ్ఞానం,విజ్ఞానం పెరుగుట,పెద్దలలో ఆసక్తి అనుభూతి కలిగించుట లక్ష్యంగా దీనిని నిర్వహి స్తున్నామన్నారు. ఇదే క్రమంలో పిల్లలలో పొదుపు అలవాటు, ఆర్థిక అవగాహన, చరిత్ర పట్ల ఆసక్తి పెరుగుతాయని ఆయన అన్నారు. ఎగ్జిబిషన్ తరహాలో నిర్వహించే కార్యక్రమంలో ప్రత్యేక నాణాల ప్రదర్శన, ఫ్యాన్సీ కరెన్సీ ప్రదర్శన కొన్ని అంశాలుగా ఉంటాయని ఆయన వివరించారు.

# దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు




**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన ఆరేపల్లి శివ నాగు వెంకట సర్వేశ్వరరావు అనే వ్యక్తికి సంబంధించిన షాపుపై ఆకివీడు గ్రామానికి చెందిన జేమ్స్ అనే వ్యక్తి మరికొందరు వ్యక్తులు దాడి చేసి షాపును ధ్వంసం చేశాడు. దీనికి సంబంధించి ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలియజేసిన వివరాల ప్రకారం ఫిర్యాది ఆరేపల్లి శివ నాగు వెంకట సర్వేశ్వరరావు చెరుకువాడ గ్రామంలో మాంసం దుకాణం ,కిళ్ళీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని ఈ నెల 28తేదీన ఆకివీడు గ్రామానికి చెందిన జేమ్స్ సిగరెట్లు కొనుగోలు చేసే సమయంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగిందని తర్వాత జేమ్స్ 15 మంది యువకులను తీసుకువచ్చి మధ్యాహ్నం 12:30 నిమిషాల సమయంలో ఫిర్యాదు పై గొడవపడి ఫిర్యాదుదారుడి తల్లిని కుమారుడను ఫిర్యాదు షాపులో పనిచేసే పిల్లి దుర్గా వెంకట్రావును చేతులతో కొట్టి గాయపరిచారని షాపులోని సామాన్లను ధ్వంసం చేసినట్లు ఆయన తెలియజేశారు సదరు జేమ్స్, అతని వెంట వచ్చిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలిపారు.

# ' రెవెన్యూ' సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం 'క్లినిక్ 'లు



భీమవరం,మేజర్ న్యూస్: కలెక్టరేట్లో ఆవరణలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందరర్భంగా కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22–ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర?ం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రెవెన్యూ క్లినిక్ ఏర్పాటుచేసి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

– రెండు అర్జీలు ఇలా ఉన్నాయి –

పాలకొల్లు మండలం పెదమామిడిపల్లికి చెందిన వర్ధినిడి ధన వెంకట నాగేష్ సురేష్ అర్జీ సమర్పిస్తూ, తన భార్య, కుమార్తెల పేరు మీద ఆచంట మండలం కరుగోరు మిల్లిలో 5.21 సెంట్లు భూమి ఉందని, తన భార్య పేరున ఉన్న భూమిలో అరసెంటు, చిన్న కుమార్తె పేరున ఉన్న భూమిలో 16 సెంట్లు, పెద్ద కుమార్తె పేరున ఉన్న భూమిలో 3.5 సెంట్లు తగ్గి ఆన్లైన్లో నమోదు అయిందని, తగ్గిన 21 సెంట్లు భూమిని సరిచూసి ఆన్లైన్ చేయించవలసిందిగా కోరారు.ఆకివీడు మండలం పెదకాపవరానికి చెందిన దాట్ల రంగరాజు అర్జీని సమర్పిస్తూ సరిపల్లి గ్రామంలో 1.15 సెంట్లు భూమి ఉందని, అడంగల్ లో 1.088 మాత్రమే నమోదు అయిందని, తన భార్యకు సరిపల్లి గ్రామంలో ఎల్పిఎం నెంబర్ 622లో 0.26 సెంట్లు తన పేరున వచ్చిందని సరిచేసి తన భార్య పేరున వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ మండలాల తహసిల్దార్ లు రావి రాంబాబు, సుందర సింగ్, దసిక వంశీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడిద శ్రీనివాసరావు, ఏవి రామాంజనేయులు, కే ఆర్ సి సి తహసిల్దార్ సాయి కృష్ణ, డిప్యూటీ తహసిల్దారులు మద్రాపు సన్యాసిరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి,





**– నూరుశాతం ఉత్తీర్ణత శాతం సాధించాలి : జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి, నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు రూపొందించిన '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చక్కగా బోధించే ఉపాధ్యాయులు, చురుకైన విద్యార్థులు ఉన్నారని, అన్నివిధాలుగా ప్రోత్స హించే ప్రభుత్వ పథకాలు ఉన్నా యని, కానీ విద్యా ప్రగతిలో ఇంకా సాధించాల్సి ఎంతో ఉందన్నారు.విద్య ప్రాధాన్యత పట్ల, విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో అనే అంశాలపై విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తే, మంచి ఫలితాలు ఉంటాయ న్నారు.ముఖ్యంగా తరగతుల వారీగా విద్యార్థుల విద్యా సామర్థ్య స్థాయి లను తెలుసుకుని, విద్యలో వెనుకబడిన విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారు, అందుకు గల కారణాలు, విద్యపై ఆసక్తి తగ్గేందుకు కుటుంబ కారణాలు ఏమైనా ఉన్నాయా వంటి సామాజిక అంశాలను కూడా తెలుసుకో వాలన్నారు. వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వెనుకబడిన సబ్జెక్టు లలో ఉత్తీర్ణత చెందేలా వారికి విద్యపై ఆసక్తి కలిగించేలా జిల్లాలో '100 రోజుల ప్రణాళిక'ను రూపొందించామని, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులను స్వచ్ఛందంగా భాగస్వాములను చేశామన్నారు. సమావేశంలో డిఈఓ వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావు ,ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా"పేపర్లెస్" పద్ధతిలో నిర్వహించబడింది. ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్,సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు.ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు https://meekosam.ap.gov.in వెబ్సైట్ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్ ను సంప్రదించ వచ్చని తెలియజేశారు.

ఈరోజు మొత్తం 45 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు,మోస పూరిత లావా దేవీ లకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందినవి,ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించ వలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు.వాట్స్అప్ ద్వారా ఇంస్టాగ్రామ్ ద్వారా ఫేస్బుక్ ద్వారా వచ్చే ఏపికే యాప్ ల వలన కలిగే అనర్థాలను గురించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి సమాచారం అందించిన యెడల వారి సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు.

## ఫోటో ,వీడియో గ్రాఫర్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



పాలకొల్లు, మేజర్ న్యూస్: ఏరియా ఫోటో ,వీడియో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా న్యాయవాది ఉండవల్లి హరి వెంకట చక్రవర్తి వ్యవహరించారు, గన్నాబత్తుల సత్యనారాయణ,బళ్ళ వీర వెంకట సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు, గౌరవ అధ్యక్షులుగా పెచ్చెట్టి శ్యామ్,అధ్యక్షులుగా శీలం గంగాధర్,ఉపాధ్యక్షులుగా చిట్నీడి రామ సత్య ఫణి కుమార్,పిట్టా కిరణ్ వెస్లీ,కార్యదర్శి వర్దినీడి దుర్గా రామ్ ప్రసాద్,సహాయ కార్యదర్శి మజ్జిరాము. పిల్లి రామాంజనేయులు,కోశాధికారి.చెల్లబోయిన యుగంధర శ్రీనివాస్, సహాయ కోశాధికారి బొక్కా రవికృష్ణ,కన్వీనర్ జాలెం చిట్టి బాబు,పి.ఆర్.ఓ.శ్రీరాములు కృష్ణ మనోహర్, బిల్డింగ్ ఇన్ చార్జి పొన్నా శ్రీ నివాస్, కార్యవర్గ సభ్యులు.వాకా గోపి వెంకట నవీన్ కుమార్,షేక్ సయ్యద్ బిబీనాగ్,జోగి రాజు,రెడ్డి శ్రీ నివాస రావుషేక్ అజీర్,వాసంశెట్టి వెంకట సత్యనారాయణ ,సలాది కుమార స్వామి ,కూడలి గోపాలకృష్ణ నియమితులయ్యారు,

## నేడు అశోక్ నగర్ సబ్ స్టేషన్లో విద్యుత్ కోత

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు మండలం, ఆర్.ఆర్.పేట ఏలూరు సెక్షన్ పరిధి లో ఉన్న 33/11 కెవి అశోక్ నగర్ సబ్ స్టేషన్లో ఉన్న 11కెవి కొత్త పేట ఫీడర్ కు చెట్లు నరుకుటకు,లైన్ మరమ్మతు చేయుటకు ఈనెల 30వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరాఫరకు అంతరాయం కలుగుతుంది. దీని వలన అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో గల గుబ్బలవారి వీధి,మాగంటివారి వీధి, శంకరమఠం వీధి, బెండపూడి వారి వీధి ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ఆగడాలలంక జెడ్పి స్కూల్లో తాగునీటి సౌకర్యానికి మానవత చొరవ



భీమడోలు,మేజర్ న్యూస్ : ఆగడాలలంక జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు, నీటి సరఫరా సమస్యలు తీర్చేందుకు మానవత భీమడోలు శాఖ చొరవతో దాతలు ముందుకు వచ్చారు. ఆగడాలలంక పాఠశాలలో మానవత భీమడోలు శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ,వ్యక్తిత్వ వికాసం తరగతులను సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కెరియర్ గైడెన్స్ విభాగం డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు రామిశెట్టి గంగాధర రావు విద్యార్థులకు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకొని ఉన్నత స్థానాలు ఎదగాలని అభిలాషించారు. తమకు ఆసక్తిగల సబ్జెక్టులను కష్టపడి కాక ఇష్టపడి చదివి పూర్తిస్థాయి విద్యావంతులుగా మారి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెట్టున పాడు గ్రామ మాజీ సర్పంచ్ భలే కాంతారావు తాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యార్థులు చేసిన విజ్ఞప్తి స్పందించారు. దాతలు, ఇతర ప్రముఖుల సహకారంతో మానవత ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమడోలు శాఖ సభ్యులు పసుపులేటి సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనా కుమారి పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో అర్జీలకు నాణ్యమైన పరిష్కారానికి చర్యలు





**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారిలో వద్ద అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 221 అర్జీలను అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల నుంచి అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.

**– అర్జీలలో కొన్ని సమస్యలు –**

పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామానికి చెందిన కొరవటి వేణు అర్జీని సమర్పిస్తూ,తాను ఒంటరి మహిళలనని, ఏవిధమైన సంపాదన లేదని, అనారోగ్యముతో బాధపడుతున్నానన్నారు. ఇటీవల కంటి చూపు కూడా మందగించిందని బతకడం కష్టంగా ఉందని తనకు పించను మంజూరు చేయాలని కోరారు.మడుగు పోలవరానికి చెందిన బి.పద్మ వేలు అర్జీని సమర్పిస్తూ తన భర్త గత సంవత్సర కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారని, వైద్య చికిత్స, జీవనోపాధికి చాలా ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పాలకొల్లు మండలం, అరట్లకట్ల గ్రామానికి చెందిన రుద్రరాజు శ్రీనివాసరాజు అర్జీ సమర్పిస్తూ, అరట్లకట్ట గ్రామంలో తనకు 61 సెంట్లు భూమి ఉందని, పట్టాదార్ పాస్ పుస్తకంలో నమోదై ఉందన్నారు. ఇటీవల సబ్ డివిజన్ చేయించగా దానిలో 52.5 సెంట్లు మాత్రమే ఉందని, 3.5 సెంట్లు భూమి తక్కువగా ఉందని, సంబంధిత సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించడం లేదని,దయచేసి తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. మొగల్తూరు మండలం కాళీపట్నానికి చెందిన తంగేళ్ల వెంకట శివ నాగరాజు తనకు రెండు కళ్ళు కనిపించవని, నూరు శాతం సదరన్ సర్టిఫికెట్ ఉందని, వికలాంగ ఫించను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.ఉండి మండలం కోలమూరుకు చెందిన ఇంటి దివ్య ఆర్జీని సమర్పిస్తూ, తన కుమారుడు దివ్యంగుడని ప్రస్తుతం 6 వేల రూపాయల పెన్షన్ వస్తుందని, వైద్యానికి, పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, దయచేసి 15వేల రూపాయలు పించను మంజూరు చేయాలని కోరారు. భీమవరంకు చెందిన బండారు సుబ్బారావు తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.జనవరి 3, 4 తేదీలలో గోదావరి క్రీడోత్సవాల జిల్లాస్థాయి క్రీడల పోటీలు నిర్వహణ..లి జిల్లా కలెక్టర్.గోదావరి క్రీడోత్సవాలలో భాగంగా డివిజినల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనవలసి ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విభాగంలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు నరసాపురం సమస్యలు వివరించిన 'దేశం' నేత నాయుడు

**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆదివారం కొంతసేపు రాష్ట్ర మంత్రులను కలుసుకున్నారు. మండలంలోని పీఎం లంకలో జరిగిన కార్యక్రమంలో పాల్గొ నేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విచ్చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ముఖ్యఅతిథిగా ఆ గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.అంత బిజీ కార్యక్రమం అయినప్ప టికీ రాష్ట్ర మంత్రులు నాయుడుతో కలిసి కొంతే సపు మాట్లాడుకున్నారు. నరసాపురం నియోజక వర్గంలో సమస్యలను నాయుడు వారికి వివరిం చారు.ఈ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కా రం కానీ ఫిషింగ్ హార్బర్, వశిష్ట వారిధి లాంటి సమస్యలను పరిష్కరిస్తే బాగుంటుందని మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికానప్పటికీ ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వం పరిష్కరి ంచామని, నియోజక



వర్గాల వారీగా కూడా కీలకమైన పనులు పై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టి సారించనున్నట్లు మంత్రులు నాయుడికి తెలిపారు.

# జిల్లా కలెక్టర్ నాగరాణికి కార్యదర్శి హోదా పదోన్నతి

**– అభినందనలు తెలిపిన జేసి,డిఆర్ఓ,జిల్లా అధికారులు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పిజిఆర్ సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.వీరితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం 2010 బ్యాచికి చెందిన ఐఏఎస్ లకు పదోన్నతి కల్పించిన జాబితాలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కార్యదర్శిగా సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించింది.

వీరికి కార్యదర్శి హోదాలో పదోన్నతి కల్పించినా పశ్చి మగోదావరి కలెక్టర్ గానే కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# అసిస్టిమ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు గ్రామానికి చెందిన అసిస్టి మినిస్ట్రీస్ అధ్యక్షులు తానేటి ఏసురత్నం తన దాత ృత్వాన్ని చాటు కున్నారు. మొగల్తూరులోని కాలనీలో నిరాశ్రయులకు ఉన్న వారికీ రాత్రి సమయంలో దోమలు మరియు చలికి ఇబ్బంది పడుతున్న 50 మంది నిరాశ్రయులకు దుప్పట్లులు పిల్లలకు బట్టలు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తానేటి రత్న రోస్, తానేటి రోనాల్డ్, మధ్య రాజేష్, పాస్టర్ జయ రాజు దంపతులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీనివాస రాజుకు జ్యోతి ప్రసాద్ మెమోరియల్ అవార్డు




**ఏలూరు, మేజర్ న్యూస్ :** సమాజ సేవలో జీవితకాలం చేసిన విశిష్ట సేవలకు ఏలూరు కు చెందిన ప్రముఖ ఇఎన్‌టి స్పెషలిస్ట్ డా.చిందా శ్రీనివాస రాజుకి డా. జ్యోతి ప్రసాద్ మెమోరియల్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును ఈ నెల 27న జరిగిన ఐఎంఏ జాతీయ వార్షిక సదస్సు సందరరేగా అందజేశారు.ఈ అవార్డును ఐసీసీ చైర్మన్ జై షా, గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శంకర్ చౌదరి , ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు సమక్షంలో డా. రాజు కి అందజేశారు. సమాజ సేవ, ప్రజారోగ్య రంగాల్లో డా. రాజు చేసిన దీరకాలిక, ఆదర్శప్రాయ సేవలకు ఇది గౌరవ గుర్తింపుగా నిలిచింది.

# తాడేపల్లిగూడెం పూర్తి స్థాయిలో అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే 'బొలిశెట్టి '



**తాడేవల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడే పల్లిగూడెం పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తామని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పురపాలకసంఘ కార్యాలయంలో సోమవారం మన కోసం మన శాసనసభ్యులు కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించారు. సత్వరం పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రధాన రహదారులను పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నామని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రెండవ సమ్మర్ స్టోరేజీ ట్యాంకును ఈ సంవత్సరంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు, లేఔట్లు తదితర ఆస్తులకు సంబంధించి క్రమబద్ధీకరణ చేసుకొని పురపాలక సంఘానికి సహకరించాలని ప్రజలను కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం పట్టణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేశారని వారికి గూడెం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాము మళ్లీ వచ్చేస్తామంటూ వైసీపీ నాయకులు పగటి కలలు కంటున్నారని వారి హయాంలో ఐదు సంవత్సరాల పాటు పట్టణాన్ని గాలికి వదిలేసి రోడ్ల ధ్వంసమైనా పట్టించుకోకుండా ప్రజల ఆగ్రహానికి గురయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.